# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 157 | పేజీలు: 4 | వెల: రూ.4/- | మంగళవారం 3 ఫిబ్రవరి 2026 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## అక్రమమార్గం ఎంచుకున్న వారు ప్రజాస్వామ్యంలో

# విచారణ ఎదుర్కోవాల్సిందే

నేరాలు చేస్తాం...

ప్రశ్నించవద్దంటే ఎలా?

హుందాగా తప్పుకుంటే

కొంతైనా మీ గౌరవం

నిలబడేది : రేవంత్ రెడ్డి

జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి

రావినారాయణరెడ్డి

నేషనల్ అవార్డు ప్రదానం

చేసిన రేవంత్ రెడ్డి

రావి నారాయణరెడ్డికి

సముచిత గౌరవం

ఇవ్వడానికి ప్రభుత్వం

కృషి చేస్తుందని సీఎం

వెల్లడి - కేసీఆర్‌పై

విమర్శల వర్షం



**హైదరాబాద్, ఫిబ్రవరి 2 (నమస్తే ఉదయం)**

రావి నారాయణరెడ్డి స్ఫూర్తితో పనిచేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. నాడు ప్రజల కష్టాలు, రాచరిక పోకడలు, అరాచక చర్యలపై రావి నారాయణరెడ్డి పోరాడారని, నిజాం పాలకులకు వ్యతిరేకంగా రావి నారాయణరెడ్డి పోరాడారని, 500 ఎకరాల భూమిని పేదలకు పంచి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. హైదరాబాద్‌లో రావి నారాయణ రెడ్డి పురస్కారాన్ని జస్టిస్ సుదర్శన్ రెడ్డికి సీఎం ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వేచ్ఛను హరించి, హక్కులకు భంగం కలిగిస్తే తిరుగుబాటు వస్తుందన్నారు. ప్రజల్లో చైతన్యం నింపిన వారే గొప్ప నాయకులు అవుతారని చెప్పారు. రావి నారాయణరెడ్డికి సముచిత గౌరవం ఇవ్వడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.

నాయకులు అర్థం చేసుకోవాలి : తెలంగాణలో పదవులన్నీ కేసీఆర్ కుటుంబం అనుభవించిందని రేవంత్ రెడ్డి విమర్శించారు. వందల ఎకరాల ఫాంహౌస్‌లు, వేల కోట్ల వ్యాపారాలు మీకే వచ్చాయని, బీఆర్ఎస్ నేతలు చేయాల్సిన తప్పులన్నీ చేశారని దుయ్యబట్టారు. మీరు జాతిపిత ఎలా అవుతారు? ఉద్యమకారులు ఎలా అవుతారు? అని నిలదీశారు. ప్రజలు తిరస్కరించినపుడు నాయకులు అర్థం చేసుకోవాలని, బీఆర్ఎస్ నేతలు ప్రజల తిరస్కారానికి గురయ్యారని హితువు పలికారు. ప్రజలే తప్పు చేశారని చెబితే ఇదెక్కడి ప్రజాస్వామ్యమని ..మిగతా 2లో



## గ్యారెంటీల పేరుతో ఓట్లు దండుకున్న కాంగ్రెస్

బూటకపు హామీలు...

మోసపూరిత వాగ్దానాలు

ఛార్జ్‌షీట్ విడుదల చేసిన బిజెపి చీఫ్ రామచంద్రరావు

**హైదరాబాద్, ఫిబ్రవరి 2 (నమస్తే ఉదయం)**

గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ ఓట్లు దండుకున్నదే కానీ ప్రజలకు చేసిందేమీ లేదని తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు విమర్శించారు. ఈ మేరకు రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై రాంచందర్ రావు నిప్పులు చెరిగారు. సోమవారం హైదరాబాద్‌లోని హోటల్ పీపుల్స్ ప్లాజాలో 'బూటకపు హామీలు - మోసపూరిత వాగ్దానాలు' అంటూ కాంగ్రెస్ అరాచక, అవినీతి పాలనపై తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు ఛార్జ్‌షీట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ బూటకపు హామీలు, మోసపూరిత వాగ్దానాలు, సేవ్ తెలంగాణ, ఓట్ బీజేపీ థీమ్‌తో ఈ ఛార్జ్ షీట్‌ను విడుదల చేశామన్నారు. రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ ఇవ్వలేని పరిస్థితుల్లో రేవంత్ ప్రభుత్వం ఉండటం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. ఉస్మానియా యూనివర్సిటీకి రూ.1000 కోట్లు ఇస్తామని ..మిగతా 2లో

## సిట్ చీఫ్ సజ్జనార్ వ్యాఖ్యలు సరికాదు

చట్టవిరుద్ధ ఫోన్ ట్యాపింగ్ అని ఎలా ప్రకటిస్తారు

ఇది పోలీస్ మాన్యువల్‌కు వ్యతిరేకం అని తెలియదా: హరీష్ రావు అభ్యంతరం



**హైదరాబాద్, ఫిబ్రవరి 2 (నమస్తే ఉదయం)**

చట్టవిరుద్ధ ఫోన్ ట్యాపింగ్ కేసులో కెసిఆర్ విచారణ ముగిసిందని నగర పోలీస్ కమిషనర్, సిట్ ఇన్‌ఛార్జ్ సజ్జనార్ చేసిన ప్రకటనపై మాజీ మంత్రి హరీశ్‌రావు సీరియస్ అయ్యారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం విచారణలోనే ఉన్నప్పుడే ఇల్లీగల్ అని ఎలా తేల్చేశారని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ ఇల్లీగల్ అవునా కాదా అనేది ఇండియన్ టెలిగ్రాఫ్ చట్టం ..మిగతా 2లో

కేసీఆర్‌ను సిట్ విచారణ కోసం

## పిలిస్తే తప్పేంటి?

నా ఫోన్, నా భర్త ఫోన్లు ట్యాప్ చేశారని అనుమానాలున్నాయి

సిట్ అధికారులు పిలిస్తే వెళ్లి విచారణకు సహకరిస్తా

సిట్ విచారణను తప్పుపడుతూ కేటీఆర్ మాట్లాడటం సరైంది కాదన్న కవిత




2

లోక్ సభలో

## గందరగోళం

రాష్ట్రపతి ప్రసంగంపై రగడ

రాజ్ నాథ్ సింగ్ వర్సెస్ రాహుల్ గాంధీ



2

## ఉద్యోగుల జీతాలకు బ్రేక్

60 వేల మందికి పెండింగ్

ఆస్తులు ప్రకటించని వారి శాలరీ నిలుపుదల

యూపీ సీఎం యోగి ఆదిత్య నాథ్ కఠిన చర్యలు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2 (నమస్తే ఉదయం)**

ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తనదైన శైలిలో పరిపాలనలో పారదర్శకత కోసం మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. తమ ఆస్తుల వివరాలను వెల్లడించని ప్రభుత్వ ఉద్యోగులపై కొరడా ఝుళిపిస్తూ, ఏకంగా 68,000 మందికి పైగా ఉద్యోగుల జీతాలను నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్దేశించిన గడువులోగా ఆస్తుల డిక్లరేషన్ సమర్పించని కారణంగానే ఈ కఠిన ..మిగతా 2లో



## ఎన్నికల్లో పోటీకి కూతుర్నే కడతేర్చాడు

ముగ్గురు పిల్లలు పోటీకి అనర్హుడని కుమార్తెను హత్య చేసిన కసాయి

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2 (నమస్తే ఉదయం)**

ఎన్నికల్లో పోటీ చేయాలనే వ్యామోహంతో కన్న కూతురును కడతేర్చాడు ఓ కసాయి తండ్రి. ఊరికి వెళ్దామని ఆ కిరాతక తండ్రి చెప్పిన మాటలను నమ్మి సంబరంగా తండ్రి వెంట వెళ్లిన చిన్నారిని.. కొంచెం అయినా కనికరం లేకుండా కిరాతకంగా హత్యచేశాడు. ముగ్గురు పిల్లలు ఉంటే పోటీకి అనర్హుడు అనే నిబంధన తెలంగాణలో ఎత్తేసినా పక్కనే ఉన్న మహారాష్ట్రలో అమలులో ఉంది. దీంతో మహారాష్ట్రకు చెందిన ఆ కిరాతకుడు సర్పంచ్‌గా పోటీచేసేందుకు ఈ దారుణానికి ఒడిగట్టాడు. చిన్నారిని నిజామాబాద్ జిల్లాలోని ఏఆర్పీ క్యాంపు వద్ద కెనాల్‌లో తోసేసి హతమార్చాడు. వివరాల్లోకి వెళ్తే.. నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని ఏఆర్పీ క్యాంపు శివారులోని నిజాంసాగర్ డీ 46 కెనాల్లో జనవరి 30 న ఓ బాలిక మృతదేహం దొరికింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు ..మిగతా 2లో

## మత్స్యకారులకు విముక్తి

బంగ్లాదేశ్ చెర నుంచి విడుదల

క్షేమంగా ఇళ్లకు చేరిన 9 మంది మత్స్యకారులు

విశాఖలో ఘన స్వాగతం పలికి, నిత్యావసర సరుకులు అందజేసిన మంత్రి అచ్చెన్నాయుడు



2

## అక్రమమార్గం ఎంచుకున్న వారు ప్రజాస్వామ్యంలో

# విచారణ ఎదుర్కోవాల్సిందే

**మొదటి పేజీ తరువాయి...**

ప్రశ్నించారు. ప్రజాస్వామ్య విలువలు గుర్తించి ప్రజాక్షేత్రం నుంచి తప్పుకుంటే గౌరవం నిలబడుతుందని, నేరాలు చేస్తాం. ప్రశ్నించవద్దని మీరెలా అంటారని ప్రశ్నించారు. అధికార దుర్వినియోగం చేసి వేల కోట్లు, వందల ఎకరాలు సంపాదించారని ఆరోపించారు. అక్రమమార్గాలు ఎంచుకున్నప్పుడు ప్రజాస్వామ్య బద్ధంగా విచారణ తప్పదని స్పష్టం చేశారు. నేరాలను విచారించవద్దని ఎక్కడా లేదని, గతంలో శిబూసోరెన్ విచారణ ఎదుర్కోలేదా? లాలూ, జయలలిత, యడియూరప్ప విచారణ ఎదుర్కోలేదా? ప్రశ్నించారు.

ఇది ఉద్యమకారుడి లక్షణం కాదు : ఈ మధ్య తెలంగాణ జాతిపిత అని కొందరు వాళ్లకు వాళ్లే రాసుకుంటున్నారని, ఉద్యమకారులం అని వాళ్లే చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. పోలీసులు చిన్న నోటీసులు ఇస్తే జాతిపితకు నోటీసులు ఇస్తారా అంటున్నారని, ఆనాడు గాంధీజీ పదవులు త్యాగం చేసి దుర్మార్గుల తూటాలకు ప్రాణాలు వదిలారని గుర్తు చేశారు. ఇప్పుడు జాతిపిత అని చెప్పుకుంటున్న వాళ్లు ఏం చేశారని, తెలంగాణ ఉద్యమం నడిపించిన ప్రొ.కోదండరామ్ ఉద్యమకారుడు కాదా? ప్రశ్నించారు. "తలుపులు బద్ధలు కొట్టి కోదండరామ్‌ను అరెస్టు చేసింది మీ పాలనలో కాదా?,




అప్పుడు ఉద్యమకారులు గుర్తుకురాలేదా?" అని నిలదీశారు. పోలీసులు తలుపులు బద్దలు కొట్టి కేసీఆర్‌ను తీసుకురాలేదు కదా అని అడిగారు. నోటీసులు ఇచ్చి కేసీఆర్‌ను విచారణకు పిలిచారని, రావి నారాయణరెడ్డి లాంటి వారు తెలంగాణ కోసం సర్వం కోల్పోయారని, పదవులు, వేల కోట్లు సంపాదించిన మీరు ఉద్యమకారులు ఎలా అవుతారని ప్రశ్నించారు. ప్రజలు మిమ్మల్ని తిరస్కరించినప్పుడు అర్థం చేసుకోవాలని హితువు పలికారు. హుందాగా తప్పుకుంటే కొంతైనా మీ గౌరవం నిలబడేదని అన్నారు. ఇదెక్కడి ఉద్యమకారుడి లక్షణం, ఇదెక్కడి జాతిపిత లక్షణమని నిలదీశారు. అక్రమమార్గం ఎంచుకున్న వారు ప్రజాస్వామ్యంలో విచారణ ఎదుర్కోవాల్సిందేనని వెల్లడించారు.

"ఈ మధ్య తెలంగాణ జాతిపిత అని కొందరు వాళ్లకు వాళ్లే రాసుకుంటున్నారు. ఉద్యమకారులం అని వాళ్లే చెప్పుకుంటున్నారు. పోలీసులు చిన్న నోటీసులు ఇస్తే జాతిపితకు నోటీసులు ఇస్తారా అంటున్నారు. తెలంగాణ ఉద్యమం నడిపించిన ప్రొ.కోదండరామ్ ఉద్యమకారుడు కాదా?తలుపులు బద్ధలు కొట్టి కోదండరామ్‌ను అరెస్టు చేసింది మీ పాలనలో కాదా? అప్పుడు ఉద్యమకారులు గుర్తుకురాలేదా? పోలీసులు తలుపులు బద్ధలు కొట్టి కేసీఆర్‌ను తీసుకురాలేదు కదా? నోటీసులు ఇచ్చి కేసీఆర్‌ను విచారణకు పిలిచారు."– రేవంత్ రెడ్డి, సీఎం

అత్యంత ముఖ్యమైనదిగా భావిస్తాను : రావి నారాయణ రెడ్డి నేషనల్ అవార్డు పొందడం అత్యంత ముఖ్యమైనదిగా భావిస్తానని జస్టిస్ సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఎన్నో అవార్డులు వచ్చినప్పటికీ ఇది ఎంతో గొప్పదిగా ప్రత్యేక మైనదని తెలిపారు. రావి నారాయణ రెడ్డి నిత్య చైతన్య స్ఫూర్తి కలిగిన వ్యక్తి అని, ఆస్తులను ప్రజలకు పంచిన మహానుభావులని కొనియాడారు.తెలంగాణ అమరవీరుల స్మారక ట్రస్టు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి సీపీఐ నేతలు చాడ వెంకటరెడ్డి, నారాయణ , పల్లా వెంకట రెడ్డి , అజీజ్ బాషా, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, తెలుగు యూనివర్సిటీ మాజీ వీసీ ఎస్వీ సత్యనారాయణ, అమర వీరుల స్మారక ట్రస్టు కార్యదర్శి కంది మల్ల ప్రతాప్ రెడ్డి, సంగీత దర్శకుడు వందే మాతరం శ్రీనివాస్ హాజరయ్యారు.

# లోక్ సభలో గందరగోళం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2 (నమస్తే ఉదయం)**

లోక్‌సభలో గందరగోళం నెలకొంది. పార్లమెంట్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం కింద చర్చ జరుగుతున్న సమయంలో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ చైనా చొరబాట్ల అంశాన్ని ప్రస్తావించారు.

చైనా సైన్యం సరిహద్దుల్లోకి చొరబడుతోందని ఆర్మీ మాజీ చీఫ్ జనరల్ ఎంఎం నరవాణే ఓ పుస్తకంలో రాశారంటూ ఓ మ్యాగజైన్‌లో ఆర్టికల్ వచ్చింది. ఆ అంశాలను రాహుల్ గాంధీ ప్రస్తావించారు. రాహుల్ మాట్లాడుతుండగా స్పీకర్ ఓం బిర్లా మైక్ కట్ చేయడంలో విపక్ష నేతలు అభ్యంతరాలు తెలిపారు.

రాహుల్ చెప్పిన పుస్తకం ఇంకా పబ్లిష్ కాలేదని బీజేపీ సభ్యులు అన్నారు. ప్రచురితంకాని పుస్తకంలోని అంశాల గురించి రాహుల్ ఎలా మాట్లాడతారని కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రశ్నించారు.

ఇది సభా నిబంధనలకు విరుద్ధమని అన్నారు. రాహుల్ గాంధీ ఏ పుస్తకంలోని అంశాలు చెబుతున్నారో, ఆ పుస్తకాన్ని సభలో చూపాలని అన్నారు. సభను అవమానించేలా రాహుల్ గాంధీ మాట్లాడుతున్నారని కేంద్ర మంత్రి అమిత్ షా అన్నారు.

సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ అఖిలేశ్ యాదవ్ మాట్లాడుతూ.. రాహుల్ గాంధీని మాట్లాడనివ్వాలని అన్నారు. చైనాకు సంబంధించిన ఆ అంశం చాలా సున్నితమైనదని చెప్పారు. చివరకు లోక్‌సభను మధ్యాహ్నం 3 గంటలకు వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు.

# ఎన్నికల్లో పోటీకి కూతుర్నే కడతేర్చాడు

**మొదటి పేజీ తరువాయి...**

చేపట్టారు.మూడు టీంలు నిందితుల కోసం గాలించింది.. బాలికను మహారాష్ట్రలోని ముఖేడ్‌కు చెందిన ప్రాచి కొండమంగలేగా గుర్తించారు. దీంతో పోలీసులు అక్కడకు వెళ్లి వివరాలు సేకరించారు. విచారణలో బాలికను కన్న తండ్రే హతమార్చినట్లు గుర్తించారు. ముఖేడ్ తాలూకాలోని కెరుర్ గ్రామానికి చెందిన కొండమంగలే పాండురంగ సెలూన్ నడుపుతూ భార్య ముగ్గురు పిల్లలతో జీవిస్తున్నాడు. అయితే రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కెరుర్ సర్పంచ్‌గా పోటీ చేయాలనే భావించాడు. అయితే ముగ్గురు పిల్లలు ఉండడంతో పోటీకి అనర్హుడిని అవుతానని అనుకున్నాడు. దీంతో ప్రస్తుత సర్పంచ్ షిండే గణేశ్‌తో కలిసి పథకం వేశారు. ముగ్గురు పిల్లల్లో ఒకరైన బాబుని ఎవరికైనా దత్తత ఇవ్వాలని అనుకున్నారు. కానీ అప్పటికే అతని పేరు మీద బర్త్ సర్టిఫికెట్ ఉందని నిర్ధారించుకున్నారు. దీనికి గాను పుణె కార్పొరేషన్ ఆఫీసు వెళ్లి బర్త్ సర్టిఫికెట్ మార్చాలని ప్రయత్నం చేశారు. కానీ బర్త్ సర్టిఫికెట్ మారదని తెలిసిన తరువాత.. ముగ్గురు పిల్లల్లో ఒకరిని చంపేసి తప్పిపోయినట్లు ప్రచారం చేయాలని పథకం రచించారు. ఇందులో భాగంగా పెద్ద కూతురు ప్రాచీని అతని తండ్రి తన బైక్‌పై ఎక్కించుకుని వచ్చి నిజామాబాద్ జిల్లాలోని ఎడపల్లి మండలంలోని ఏఆర్పీ క్యాంపు శివారులోని నిజాంసాగర్ డీ 46 కెనాల్‌లో బాలికను తోసేశాడు. దీంతో చిన్నారి మృతి చెందింది.

# సిట్ చీఫ్ సజ్జనార్ వ్యాఖ్యలు సరికాదు

**మొదటి పేజీ తరువాయి...**

**మొదటి పేజీ తరువాయి...**

నిర్ణయించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ వ్యాఖ్యలను కోర్టు ధిక్కరణ కింద పరిగణించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ అంశంపై విచారణ కొనసాగుతున్న దశలోనే దీనిని అక్రమంగా పేర్కొనడం చట్ట విరుద్ధమని హరీశ్‌రావు తెలిపారు. కానీ ఈ తరహా వ్యాఖ్యలు సిట్ చీఫ్ సజ్జనార్ చేయడం తీవ్ర ఆందోళన కలిగిస్తుందని విమర్శించారు. రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్యంలో న్యాయస్థానం తుది తీర్పు ఇచ్చే వరకు ఏ ఆరోపణను కూడా నేరంగా పరిగణించకూడదన్నది స్థిరమైన న్యాయసూత్రమని ఆయన స్పష్టం చేశారు. ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 21లో భాగమైన డాక్టరిన్ ఆఫ్ ప్రిజంప్షన్ ఆఫ్ ఇన్నొసెన్స్ చెబుతుందని తెలిపారు. దర్యాప్తు చేయడమే పోలీసుల బాధ్యత తప్ప.. తీర్పు చెప్పే అధికారం వారికి లేదని వ్యాఖ్యానించారు..ఫోన్ ట్యాపింగ్ చట్టబద్ధమా? కాదా అన్నది భారత టెలిగ్రాఫ్ చట్టంలోని సెక్షన్ 5(2), ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యాక్ట్ అలాగే పీయూసీఎల్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీంకోర్టు నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఉందో లేదో న్యాయస్థానమే నిర్ణయించాల్సి ఉంటుందని హరీశ్‌రావు స్పష్టం చేశారు. కానీ కేసీఆర్ సిట్ విచారణ పూర్తయ్యిందని చేసిన అధికారిక ప్రకటనలోనే అక్రమమం అని తేల్చడం సరికాదని అన్నారు. సిట్ చీఫ్ సజ్జనార్ వ్యాఖ్యలు దర్యాప్తు ఫలితంపై ముందస్తు అభిప్రాయంతో ఉ న్నట్లు కనిపిస్తున్నాయని హరీశ్‌రావు తెలిపారు. ఇది ఆలిండియా సర్వీసెస్ (కండక్ట్) రూల్స్ 1968కు విరుద్ధమని అన్నారు. మాజీ సీఎం, ప్రతిపక్ష నాయకుడికి సంబంధించి రాజకీయంగా సున్నితమైన అంశంలో ఇలాంటి వ్యాఖ్యలు రావడం ద్వారా దర్యాప్తులో నిష్పక్షపాతత్వంపై అనుమానాలను కలిగిస్తున్నాయని తెలిపారు. విచారణకు ముందే తప్పు జరిగిందనే భావన కలిగించేలా చేసిన ప్రకటనలు ప్రజలకు న్యాయవ్యవస్థపై ఉన్న విశ్వాసాన్ని దెబ్బతీస్తాయని అన్నారు. పోలీస్ కమ్యూనికేషన్లను రాజకీయ కథనాలను బలపరిచేందుకు ఉపయోగించరాదని స్పష్టం చేశారు.

# మత్స్యకారులకు విముక్తి

## బంగ్లాదేశ్ చెర నుంచి విడుదల

## క్షేమంగా ఇళ్లకు చేరిన 9 మంది మత్స్యకారులు

## విశాఖలో ఘన స్వాగతం పలికి, నిత్యావసర సరుకులు అందజేసిన మంత్రి అచ్చెన్నాయుడు

**విశాఖపట్నం ఫిబ్రవరి 2 (నమస్తే ఉదయం)**

బంగ్లాదేశ్ నౌకాదళం చెరలో చిక్కుకున్న తొమ్మిది మంది విజయనగరం జిల్లా మత్స్యకారుల వ్యవహారం సుఖాంతమైంది. రాష్ట్ర వ్యవసాయ, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తమ శాఖా పరంగా తీసుకున్న ప్రత్యేక శ్రద్ధ, దౌత్యపరమైన ఒత్తిడి కారణంగా మత్స్యకారులు సోమవారం క్షేమంగా విశాఖ తీరానికి చేరుకున్నారు. అధికారులు వారికి స్వాగతం పలికారు. మూడు నెలలుగా సాగుతున్న ఉత్కంఠకు తెరపడటంతో వారి కుటుంబాల సంబరాలు మిన్నంటాయి. వారంతా సోమవారం క్షేమంగా నివాసాలకు చేరుకున్నారు. గత అక్టోబర్లో మత్స్యకారులు పొరుగు దేశంలో బందీలుగా చిక్కుకుపోయారన్న వార్త తెలియగానే మంత్రి అచ్చెన్నాయుడు అత్యంత వేగంగా స్పందించారు. కేవలం ఆదేశాలకే పరిమితం కాకుండా, ప్రతి దశలోనూ వ్యక్తిగత పర్యవేక్షణ చేశారు. మత్స్యశాఖ మంత్రిగా అధికారులను వెంటనే అప్రమత్తం చేసి, పడవ రిజిస్ట్రేషన్ వివరాలు, మత్స్యకారుల చిరునామాలను సేకరించి కేంద్ర విదేశాంగ శాఖకు నివేదించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు వద్దకు స్వయంగా సమస్యను వివరించారు మత్స్యకారుల దీనస్థితిని వివరించి కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు లేఖ రాయించడంలో కీలక పాత్ర పోషించారు. మూడు నెలల కాలంలో విడుదల కావడంలో మంత్రి అచ్చెన్నాయుడు చేసిన కృషి అభినందనీయమని మత్స్యకారులు మత సంతోషాన్ని పంచుకున్నారు. భారత కోస్ట్‌గార్డ్, బంగ్లాదేశ్ అధికారులతో మత్స్యశాఖ ఉన్నతాధికారులు నిరంతరం టచ్‌లో ఉండేలా చూస్తూ, విడుదల ప్రక్రియలో ఎదురైన సాంకేతిక అడ్డంకులను తొలగించారు. బంగ్లాదేశ్ సరిహద్దుల నుంచి విడుదలైన మత్స్యకారులు సోమవారం ఉదయం విశాఖ చేరుకున్నారు. తమను సురక్షితంగా రప్పించడంలో అహర్నిశలు కృషి చేసిన మత్స్యశాఖ మంత్రి అచ్చెన్నాయుడికి మత్స్యకారుల కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మా అచ్చెన్నాయుడు గారే మాకు పెద్ద దిక్కుగా నిలబడ్డారు.. ఆయన చొరవ వల్లే ఈ రోజు మా వారు కళ్లముందు ఉన్నారని... మత్స్యకార మహిళలు భావోద్వేగానికి లోనయ్యారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. మత్స్యశాఖ మంత్రిగా మా మత్స్యకారుల క్షేమమే మాకు ప్రథమ ప్రాధాన్యం. బంగ్లాదేశ్‌లో ఉద్రిక్తతలు ఉన్నా, కేంద్ర ప్రభుత్వ సాయంతో వారిని రప్పించగలిగాం. ఆపదలో ఉన్న మత్స్యకారులను ఆదుకోవడంలో ఈ ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు.

# ఉద్యోగుల జీతాలకు బ్రేక్

**మొదటి పేజీ తరువాయి...**

చర్యలు తీసుకున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది.

యూపీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరూ తమ చర, స్థిరాస్తుల వివరాలను ప్రతి ఏటా ప్రభుత్వ పోర్టల్ మానవ సంపద లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. 2024 డిసెంబర్ 31వ తేదీని దీనికి చివరి గడువుగా నిర్ణయించారు. అయితే, రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 1.25 లక్షల మంది ఉద్యోగులు ఉండగా, కేవలం సగం మంది మాత్రమే వివరాలు సమర్పించారు. మిగిలిన వారికి జనవరి 31 వరకు చివరి అవకాశం ఇచ్చినప్పటికీ, ఇంకా 13 శాతం మంది సుమారు 68,000 మంది నిర్లక్ష్యం వహించడంతో యోగి సర్కార్ ఈ గట్టి నిర్ణయం తీసుకుంది.

జీతాలు నిలిపివేసిన వారిలో క్లాస్–1 నుంచి క్లాస్–4 వరకు అన్ని కేడర్ల ఉద్యోగులు ఉన్నారు. ముఖ్యంగా పోలీసు శాఖ, విద్యాశాఖ, రెవెన్యూ శాఖల్లో అత్యధిక సంఖ్యలో ఉద్యోగులు వివరాలు సమర్పించలేదని సమాచారం. అవినీతి రహిత పాలన అందించడమే మా లక్ష్యం. ఆస్తుల వివరాలు చెప్పడానికి ఎందుకు భయపడుతున్నారు అని ఉన్నతాధికారులు ప్రశ్నిస్తున్నారు. ఆస్తుల వివరాలు సమర్పించే వరకు సదరు ఉద్యోగుల బ్యాంక్ ఖాతాల్లో జీతాలు జమ కావని ఆర్థిక శాఖ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

ప్రభుత్వ నిర్ణయంపై ఉద్యోగ సంఘాల నుంచి మిశ్రమ స్పందన వస్తోంది. సాంకేతిక కారణాల వల్ల కొందరు వివరాలు అప్‌లోడ్ చేయలేకపోయారని, వారికి మరింత సమయం ఇవ్వాలని కొందరు కోరుతుండగా, నిజాయితీగా ఉండే వారికి భయం ఎందుకని సామాన్య జనం సోషల్ మీడియాలో యోగి నిర్ణయాన్ని సమర్థిస్తున్నారు. ఇతర రాష్ట్రాల్లో కూడా ఇలాంటి నిబంధనలు అమలు చేస్తే ప్రభుత్వ వ్యవస్థల్లో జవాబుదారీతనం పెరుగుతుందనే చర్చ ఇప్పుడు దేశవ్యాప్తంగా మొదలైంది.



# గ్యారెంటీల పేరుతో ఓట్లు దండుకున్న కాంగ్రెస్

**మొదటి పేజీ తరువాయి...**

సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని.. కానీ నేటికి ఒక్క పైసా కూడా ఇవ్వలేదని గుర్తు చేశారు. ఆరోగ్య శ్రీ పథకం కింద వేల కోట్ల రూపాయిల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. రాష్ట్రంలో విద్య, వైద్యం పూర్తిగా కుంటుపడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన వాగ్దానాల్లో ఏ ఒక్కటీ సంపూర్తిగా అమలు కాలేదన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు నేరుగా లబ్దిదారులకు అందుతున్నాయని.. తద్వారా లక్షలాది మంది లబ్ది పొందుతున్నారని వివరించారు. షో పుటప్ తప్ప.. రాష్ట్రంలో ఒక్క ఇందిరమ్మ ఇల్లు లేదంటూ రేవంత్ ప్రభుత్వంపై మండిపడ్డారు. ఓట్ల కలెక్షన్ల కోసమే ఇందిరమ్మ ఇళ్లు అంటూ ఎద్దేవా చేశారు. మున్సిపాలిటీలకు చేసిందేమిటో చెప్పాలంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా ఆయన నిలదీశారు. 7 మున్సిపల్ కార్పొరేషన్లలో టాక్సీల పేరు మీద భారీ కుంభకోణం జరుగుతోందని విమర్శించారు. దీనిలో రూ. 250 కోట్లకుపైగా కుంభకోణం జరిగిందని వివరించారు. మున్సిపాలిటీలకు వచ్చే నిధుల్లో ప్రతి పైసా కేంద్ర ప్రభుత్వం నుంచి వస్తున్నవేనని గుర్తు చేశారు. రాష్ట్రంలో రహదారులన్నీ అధ్వానంగా మారాయని.. నిత్యం రోడ్డు ప్రమాదాల వల్ల అనేక మంది మరణిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో క్రైమ్ విపరీతంగా పెరిగిపోయిందంటూ ఆందోళన వ్యక్తం చేశారు. లా అండ్ ఆర్డర్ పూర్తిగా విఫలం అయిందన్నారు. డ్రగ్స్‌కు కేంద్రంగా తెలంగాణ మారిపోయిందంటూ మండిపడ్డారు.హిందూ దేవాలయాలపై దాడులు పెరుగుతున్నాయన్నారు. చివరకు దేవాలయాల భూములు రియల్ ఎస్టేట్ వ్యాపారంగా మారుతున్నాయని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం.. కమిషన్, కాంట్రాక్ట్, కరప్షన్ ప్రభుత్వమని అభివర్ణించారు. ఇది 40 పర్సెంట్ కమిషన్ ప్రభుత్వమని వ్యంగ్యంగా అన్నారు. తమ ఫోన్లు ట్యాపింగ్ చేసి.. తమపైనే కేసులు పెట్టారని మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ చేయవలసిన అవసరం ఎందుకొచ్చిందంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. తొలుత బీజేపీ నేతల ఫోన్లనే ట్యాపింగ్ చేశారని గుర్తు చేశారు. సేవ్ తెలంగాణ.. ఓట్ బీజేపీ నినాదంతో ప్రజల్లోకి వెళ్తామని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ప్రజలు ఆలోచించాలని, గతంలో రెండు పార్టీలకు అవకాశం ఇచ్చారని.. ఒకసారి బీజేపీకి కూడా అవకాశం ఇవ్వండంటూ టీ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు విజ్ఞప్తి చేశారు.

# కేసీఆర్‌ను సిట్ విచారణ కోసం పిలిస్తే తప్పేంటి? : కవిత

**హైదరాబాద్, ఫిబ్రవరి 2 (నమస్తే ఉదయం)**

ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి రెండేళ్లవుతున్నా సిట్ విచారణ ముగింపునకు రావడం లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. విచారణ త్వరగా పూర్తిచేసి దోషులకు శిక్ష పడేలా చూడాలని ఆమె కోరారు. హైదరాబాద్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కవిత పాల్గొని మాట్లాడారు. సిట్ విచారణలో ఏం జరిగిందో మాజీ సీఎం కేసీఆర్ చెబుతారని భావిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.

మా ఫోన్లు ట్యాప్ చేశారనే అనుమానాలున్నాయి : సిట్ విచారణను తప్పుపడుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడటం సరికాదని, చట్టాలను అందరూ గౌరవించాలని కవిత అన్నారు. చట్టానికి సహకరించాలని పేర్కొన్నారు. గుంట నక్కలతో కలిసి కాంగ్రెస్ పార్టీ డ్రామాలాడుతోందన్న కవిత తన భర్త ఫోన్లు ట్యాప్ చేశారనే అనుమానాలున్నాయని చెప్పారు. సిట్ అధికారులు విచారణకు పిలిస్తే వెళ్లి సహకరిస్తానని స్పష్టం చేశారు.

ఇక్కడి ప్రజలను నిర్మల విస్మరించారు : కేంద్రంలోని బీజేపీ తీరు సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణకు ఐఐఎం, నవోదయాలు, బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ ఇంకా ఇవ్వట్లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. మెట్రో రైల్ ఫేజ్–2 గురించి బడ్జెట్‌లో ప్రస్తావనే లేదన్న ఆమె తెలుగింటి ఆడబిడ్డ నిర్మల తెలంగాణ ప్రజలను విస్మరించారని మండిపడ్డారు. ఏపీ పునర్విభజన చట్టంలోని అంశాలు 12 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్నాయని, రాష్ట్రంలో ఒక్క ప్రాజెక్టుకు కూడా జాతీయ హోదా ఇవ్వలేదని దుయ్యబట్టారు. కొత్త ఎయిర్‌పోర్టులు, ఆర్ఆర్ఆర్‌ను పెండింగ్‌లోనే పెట్టారని ఆక్షేపించారు. రాష్ట్రప్రభుత్వం 47 అంశాల గురించి అడిగితే ఏమీ ఇవ్వలేదని, ఇద్దరు కేంద్రమంత్రులు ఉండి రాష్ట్రానికి ఏమీ తేలేకపోవడం బాధాకరమన్నారు. దేశంలో విద్య, వైద్యానికి 1, 2 శాతమే నిధులు కేటాయించటం దారుణమని కవిత ఆక్షేపించారు.

"చట్టానికి ఎవరూ అతీతులు కాదనడానికి మాత్రం మనం ఆలోచన చేసుకోవాలి. ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్ గారిని పిలిచిన తర్వాత కూడా కేటీఆర్ మాట్లాడుతూ విచారణ పిలవడమే నేరం, ఘోరం అన్నట్లుగా చెబుతున్నారు. ప్రజాజీవితంలో ఉన్నప్పుడు అన్ని పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుంది. అసలు విచారణకే పిలవకూడదన్నట్లుగా మాట్లాడుతున్నారు. అసలు ఈ పరిస్థితి ఇప్పుడు ఎందుకొచ్చింది. ఇన్నీ రోజులు కేసీఆర్‌ను పిలవలేదు కదా విచారణకు. విచారణకు పిలిస్తే వెళ్లక తప్పదు. ఇప్పుడు నన్ను పిలిస్తే కూడా వెళ్తా. చట్టానికి అందరం కూడా సహకరించాలి. అందరం పోతం. వారి ఆలోచనా విధానంలో మార్పు రానంత కాలం బీఆర్ఎస్ పార్టీని మాత్రం ఎవరూ కూడా బాగు చేయలేరు"–కల్వకుంట్ల కవిత, జాగృతి అధ్యక్షురాలు

మున్సిపల్‌లో పోటీ చేస్తున్నాం : తెలంగాణలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో మంచి అభ్యర్థులను ఎన్నుకోవాలని కవిత ప్రజలను కోరారు. పుర ఎన్నికల్లో జాగృతి నేతలు ఏఐఎఫ్‌బీ గుర్తుతో పోటీ చేస్తున్నారని తెలిపారు. మోదీ బడే భాయ్ అంటూ సీఎం ఢిల్లీకి 30 సార్లు తిరిగినా రూ.30 కోట్లు కూడా సాధించలేదని విమర్శించారు. గత రెండేళ్లలో అగ్నిప్రమాదాల్లో 22 మంది చనిపోయినా వాటి నివారణకు ఏమాత్రం చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కవిత మాట్లాడితే పట్టించుకోం! : మాజీ మంత్రి కేటీఆర్ హైదరాబాద్‌లో విలేకరులతో చిట్‌చాట్ నిర్వహించారు. పురపాలక ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు మంచి ఫలితాలు వస్తాయనే ప్రచారం స్థానికంగానే జరుగుతుందని అన్నారు. చాలా మంది తమ గురించి రకరకాలుగా మాట్లాడుతుంటారని, అన్నింటిపైనా స్పందించాల్సిన అవసరం లేదని చెప్పారు. మాజీ ఎమ్మెల్సీ కవితను ఉద్దేశించే ఈ వ్యాఖ్యలు చేశారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# హ్యాపీ హోమ్స్ కాలనీ ఫుట్ పాత్ ఆక్రమణలను తొలగించాలి: వివిధ కాలనీల ప్రతినిధులు



హాప్పి హోమ్స్ కాలనీ లో ఫుట్ పాత్ లపై దుకాణాలు, హోటళ్ళు వద్దు అంటు నిరసన వ్యక్తం చేస్తున్న వివిధ కాలనీల ప్రతినిధులు



రోడ్లపై కూరగాయల దుకాణాలు



కార్పొరేటర్ పి జయప్రకాష్ తో కలసి రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి కి వినతి పత్రం అందచేస్తున్న హాపి హోమ్స్ పరిసర కాలనీల ప్రతినిధులు

బుద్వేల్, ఫిబ్రవరి 2 (నమస్తే ఉదయం)

పది కాలనీలకు ఉన్న ఏకైక రహదారిలో ఉన్న ఫుట్ పాత్ లను ఆక్రమించి దుకాణాలు, హోటళ్లు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతు సోమవారం హప్పీ హోమ్స్ కాలనీ, గోల్డెన్ హైట్స్ కాలనీ, జన చైతన్య ఫేజ్ 1,2,3, గ్రాండ్ మీడోస్, ఏజీ కాలనీ, పరమరెడ్డి హిల్స్ లకు చెందిన కాలనీ అసోసియేషన్ల ప్రతినిధులు నిరసన కు దిగారు. అనంతరం వారు రాజేంద్రనగర్ కార్పొరేటర్ పి జయప్రకాష్ తో కలిసి రాజేం ద్రనగర్ జోనల్ కమిష నర్ అనురాగ్ జయంతి, రాజేంద్రనగర్ పోలీసులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయా కాలనీ అసోసియేషన్ ల అధ్యక్షులు డాక్టర్ జీఎస్ విజయ భూషణం, అమీనుద్దీన్, సుజాత్ పటేల్, ముజాహిద్ సికిందర్, ఫారూఖ్ హుస్సేనీ, క్యాప్టెన్ జాహేద్, స్టార్ మెడికల్ ముజాహిద్ లు మాట్లాడుతూ, వివిధ కాలనీలకు వెళ్లే ఏకైక రహదారి హప్పీహోమ్స్ కాలనీ రహదారి అని, ఆ రహదారిలో ఉన్న ఫుట్ పాత్ ల పై దుకాణాలను ఏర్పాటు చేయడం వల్ల ఫుట్ పాత్ లు ఆక్రమణకు గురై నాయన్నారు. దుకాణాలకు వచ్చే వారు రోడ్లపై వాహనా లను పెడుతుండటంతో ట్రాఫిక్ జామ్ అయి తరచు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఫుట్ పాత్ లను సమీపంలో ఉన్న నివాసాల వారు అద్దెకు ఇచ్చుకుంటు న్నారని వాపోయారు. ఈ విషయమై 2025 అక్టోబరు 15వ తేదీన రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ బి సురేందర్ రెడ్డి కి, టౌన్ ప్లానింగ్ ఏసీపీ శ్రీధర్, ట్రాఫిక్ పోలీసులకు ఫిర్యాదు చేశామని, వారిని కాలనీకి పిలిపించి చూపించామని గుర్తు చేశారు. అయినా వారు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. సుమారు మూడు వేల ఇండ్లు ఉన్న ఈ ప్రాంతంలో పదివేల మంది జనాభ కు ఈ దుకాణాల వల్ల ఇబ్బందులు కలుగుతున్నాయ న్నారు. దీనిపై సంబందిత అధికారులు చర్యలు తీసుకో వాలని, లేని పక్షంలో కాలనీల ప్రజల తో కలసి రాస్తారోకో లు నిర్వహించాల్సి ఉంటుందన్నారు.



ఉద్యాన వర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండ రాజిరెడ్డి ని సన్మానిస్తున్న ఉద్యోగ సంఘాల నాయకులు

## ఉద్యాన వర్శిటీ వైస్ చాన్సలర్ కు సన్మాణం

బుద్వేల్, ఫిబ్రవరి 2 (నమస్తే ఉదయం)

శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులకు మెడికల్ రీయంబర్స్మెంట్ ఇవ్వడం, టైమ్ స్కేల్ వర్కర్స్ కు కంపెన్సేషన్ గ్రాట్యూటీ క్రింద రూ. 3లక్షల ప్రొసిడింగ్స్ ఇచ్చినందుకు సోమవారం వర్శిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ దండ రాజిరెడ్డిని ఉద్యోగ సంఘం నాయకులు సన్మానించారు. వర్శిటీ నాన్ టీచింగ్ ఎం ప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పోతురాజు యాదయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ ఎ భగవాన్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని వివిధ రీసెర్చ్ స్టేషన్ లు అశ్వారావుపేట్ నుంచి రామారావు, రమణ, శ్రీనివాస్, సంగారెడ్డి నుంచి రత్నయ్య, జబ్బార్, కిషన్, కొండమల్లేపల్లి నుంచి శ్రీనివాసులు, వెంకటేశ్, మల్యాల నుంచి ఆమీర్, వెం కన్నలు హాజరైనారు. నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చెంచు రామయ్య, పాలకమండలి సభ్యులు రజనీకాంత్, రాజేశ్వరి, వెంకటేశ్, దీపారాణి, వంశీక్రిష్ణగౌడ్, రత్నకాంత్, అనిల్రెడ్డి, వెంకటస్వామి, ముకేశ్, శ్రీకాంత్, బెంజమిన్, విజయ్ కుమార్. హరిక్రిష్ణ, పెరిరెడ్డి, చంటి, ఉదయ్, సాయి తదితరులు పాల్గొన్నారు.



## బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తున్న వారికి జరిమానా విధించిన శానిటరీ ఇన్స్పెక్టర్

పటాన్ చెరు, ఫిబ్రవరి 2

(నమస్తే ఉదయం): బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తున్న వ్యక్తులకు జరిమానా విధించి నట్లు బొల్లారం డివిజన్ శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ చెప్పారు. అమీన్పూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్ ఆదేశాల మేరకు బొల్లారం డివిజన్ శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ రోడ్లపై చెత్త వేసే వారిని గుర్తించి పట్టుకుని వారికి జరిమానాలు వేయడం జరిగిందని అన్నారు. ఖచ్చితంగా చెత్తను వేరుచేసి స్వచ్ఛ ఆటోకు వేయాలని సూచించినట్లు ఆయన చెప్పారు.



## పార్టీ కోసం కష్ట పడ్డ వారికి టికెట్ ఇవ్వరా

చేవెళ్ల, ఫిబ్రవరి 2(నమస్తే ఉదయం) :

కాంగ్రెస్ పార్టీకి సంవత్సరాల పాటు సేవ చేసిన టికెట్ దక్కకపోవడం దురదృష్టకరమని కాంగ్రెస్ పార్టీ నాయకుడు, న్యాయవాది ఎరుకల శంకరయ్య ఆవేదన వ్యక్తం చేశారు. చేవెళ్ల మున్సిపాలిటీ 17వ వార్డు నుండి టికెట్ ఆశించినా ఆయన టికెట్ దక్కకపోవ డంతో సోమవారం విలేకరులతో మాట్లాడుతూ తన కుటుంబం మూడు తరాలపాటు కాంగ్రెస్ పార్టీ సేవలో నిమగ్నమైందన్నారు.తాతతో పాటు తన తండ్రి తాను కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం కృషి చేసినట్లు తెలిపారు.ఎన్నడూ ఏ పదవిని ఆశించలేదని ప్రస్తుతం 17వ వార్డు ఎస్టీ కావడంతో టికెట్ ఆశించినట్లు తెలిపారు. అధిష్టానం తమ మనవిని కాదని ఇతర పార్టీ నుండి వచ్చిన వారికి టికెట్టు కేటాయించడం దురదృష్టకర మన్నారు. పార్టీ జెండా మోసిన వారికి టికెట్టు అందించకపోవడం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీకి కట్టుబడి ఉంటామని పార్టీని బలోపేతం చేసేందుకు తన సాయి శక్తులు కృషి చేస్తానని వెల్లడించారు. తనను పార్టీ అభ్యర్థిగా నిలిపేందుకు ప్రయత్నిం చిన ప్రతి నాయకునికి కార్యకర్తకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## మహిళా మండలి భవనాన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి ఎలా ఇస్తారు ?

బుద్వేల్, ఫిబ్రవరి 2 (నమస్తే ఉదయం):



రాజేంద్రనగర్ మహిళా మండలి భవనాన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి కేటాయించడంతో మహిళా మండలి అధ్యక్షురాలు దుంబాల ఝాన్సీరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నిరసనలు వ్యక్తం చేశారు. మహిళా మండలి భవనాన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి ఇవ్వడమేమిటని ప్రశ్నించారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి ఏర్పాట్లు చేస్తుండటంతో అడ్డుకున్నారు. రాజేం ద్రనగర్ పోలీసులు రంగ ప్రవేశం చేసి ఆమెను అక్కడి నుంచి తీసుకువెళ్లారు. అనంతరం రాజేం ద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ బి. సురేందర్ రెడ్డి కలుగచేసుకుని భవనంలో మహిళలకు సగం బాగాన్ని ఇస్తామని చెప్పడంతో మహిళా సంఘాల నాయకులు శాంతించారు.





దివంగత జె నాగమల్లయ్య గౌడ్ చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న సీపీఐ రాష్ట్ర నాయకులు పుస్తకాల నర్సింగ్ రావు, రాజేంద్రనగర్ మండల కార్యదర్శి కన్యగారి నర్సింహారెడ్డి తదితరులు

## సీపీఐ నేత జే నాగమల్లయ్య గౌడ్ సేవలు మరువలేనివి

### పుస్తకాల నర్సింగ్ రావు

బుద్వేల్, ఫిబ్రవరి 2 (నమస్తే ఉదయం)

రాజేంద్రనగర్ మండలంలో సీపీఐ నిర్మాణం, ప్రజా సంఘాల ఏర్పాటు లో పార్టీ రాజేంద్రనగర్ మండల మాజీ కార్యదర్శి దివంగత జీనుగుంట్ల నాగమల్లయ్య గౌడ్ కృషి మరువలేనిదని ఆ పార్టీ రంగారెడ్డి జిల్లా మాజీ కార్యదర్శి పుస్తకాల నర్సింగ్ రావు, రాజేంద్రనగర్ మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి అన్నారు. జె నాగమల్లయ్య గౌడ్ 7వ వర్ధంతి సందర్భంగా సోమవారం బుద్వేల్ లో గల సీపీఐ రాజేంద్రనగర్ మండల కార్యాలంలో ఆయన చిత్రపటానికి పార్టీ నాయకులతో కలసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బుద్వేల్ లో సీపీఐ పార్టీ కార్యాలయం (ఏఆర్ దేవరాజ్ భవన్) నిర్మాణంలోను నాగమల్లయ్య గౌడ్ పాత్ర ఎంతో ఉందన్నారు. నాగమల్లయ్య గౌడ్ కు ఇతర పార్టీలలో అవకాశాలు న్నప్పటికి ఆయన నిరంతరం పేదల కోసం ఆలోచించేవారన్నారు. ఆయన లేకున్నా నేటికి వారి సంతానం సీపీఐ లోనే ఉండి పేద ప్రజల కోసం పనిచేస్తు న్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం ఎ రియాజ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు జె ఆనంద్ గౌడ్, రాజేం ద్రనగర్ మండల సహాయ కార్యదర్శి జే విజయ్ ఆనంద్ గౌడ్, కార్యాలయ కార్యదర్శి జి.సత్యం, మండల కౌన్సిల్ సభ్యులు జై సదానందం గౌడ్, డి రాంచంద్రయ్య, క్రిష్ణ, వాణి. నాగార్జున, పుష్ప, శాంతమ్మ, సుజాత, ఉర్మిళ, బుజ్జి, సిద్ధిఖీ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



ఉడంగడ్డ లో అధికారులతో కలిసి పర్యటిస్తున్న ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్

## బస్తీలలో నెలకొన్న సమస్యలు పరిష్కరిస్తా : ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్

.బుద్వేల్, ఫిబ్రవరి 2 (నమస్తే ఉదయం)

బస్తీలలో నెలకొన్న సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నామని రాజేం ద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ అన్నారు. సోమవారం అత్తాపూర్ సర్కిల్ కాటేదాన్ డివిజన్ పరిధిలోని ఉడంగడ్డ, పల్లెచెరువు బస్తీలలో ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ డిప్యూటీ కమిషనర్ వి సమ్మయ్య తో కలసి పర్యటించారు. బస్తీలలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానికులతో మాట్లాడి త్వరలోనే సమస్య లను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, అస్థవ్య స్థంగా ఉన్న డ్రైనేజీ సమస్యలను పరిష్కరించి నూతన డ్రైనేజీ లైన్ల ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. తాగునీటి ఇబ్బందులు ఎదురుకాకుండ చర్యలు తీసుకోవాలన్నారు. అవసరం ఉన్న చోట సీసీ రోడ్లను ఏర్పాటు చేయాలని సూచించారు, వీధి దీపాలు వెలిగేలా అధికారులు కృషి చేయాలన్నారు. బస్తీలలో ఉన్న శ్మశానవాటికలలో మౌళిక సదుపాయాల కల్పన కు ప్రత్యేక చర్యలు తీసు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వి.సమ్మయ్య, ఈఈ వెం కటశేషయ్య, డీఈ సునీత, అర్బన్ బయోడైవర్సిటీ అశోక్, డిప్యూటీ ప్రాజెక్టు ఆఫీసర్ డాక్టర్ ఎ స్వాతి. వెటర్నరీ డాక్టర్ శ్రీకాంత్, జలమండలి డిప్యూటీ జనరల్ మేనేజర్ రేణుక నాయకులు వి.హరిచరణ్, టి.ప్రేం గౌడ్, రాము, తదితరులు పాల్గొన్నారు.

## ద్యాన పంటలలో అదనపు సాగు విస్తీర్ణం అవసరం : డాక్టర్ దండ రాజిరెడ్డి

బుద్వేల్, ఫిబ్రవరి 2 (నమస్తే ఉదయం)



పెరుగుతున్న రాష్ట్ర అవసరాల దృష్ట్యా తెలంగాణ రాష్ట్రంలో ఉద్యాన పంటల సాగు విస్తీర్ణం పెంచాల్సిన అవసరం ఉందని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉప కులపతి డాక్టర్ దండ రాజిరెడ్డి అన్నారు. ప్రత్యేకంగా కూరగాయల అవసరాలు తీరటా నికి ఇప్పుడున్న 11లక్షల ఎకరాలకు అదనంగా మరో 2.47 లక్షల ఎకరాలు అవసరమన్నారు. సాలీన 50వేల ఎకరాల చొప్పున పెంచే టార్గెట్ పెట్టుకోవాలన్నారు. కేరళ, మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ లలో తెలంగాణ కంటే అధిక ఉద్యాన పంటల విస్తీర్ణం ఉందన్నారు. ఉద్యాన ఉత్పత్తులు ప్రత్యేకించి కూరగాయల ధరల స్థిరీకరణకు సాగు విస్తీర్ణతతో పాటు శీతల గిడ్డంగుల విలువ ఆధారిత ఉత్పత్తులు, మార్కెటింగ్ వ్యవస్థలు వ్యవస్థీకృతం చేయాలని పేర్కొన్నారు. 85శాతం పైగా ఉన్న చిన్న సన్నకారు రైతులకు ఉపాధి తో పాటు ఆదాయం పెంపుకోసం కూరగాయల సాగు చేయాలని డాక్టర్ రాజిరెడ్డి అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో ఉద్యాన అవసరాలు తీర్చడానికి ప్రణాళికతో కూడిన విధానాలను రూపొందిం చడం జరిగిందన్నారు.







## సాంఘిక శాస్త్ర ప్రతిభ పోటీల్లో ప్రతిభ చాటిన మైలార్ దేవ్ పల్లి విద్యార్థి ఎం. నవ్య

రాజేంద్రనగర్, ఫిబ్రవరి 2(నమస్తే ఉదయం)

తెలంగాణ రాష్ట్ర సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లాలో జరిగిన సాంఘిక శాస్త్ర ప్రతిభా పరీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ మండల జడ్పిహెచ్ఎస్ మైలార్ దేవ్ పల్లి విద్యార్థి ఎం. నవ్య ప్రతిభ చాటి 90 మార్కులతో ఇంగ్లీష్ మీడియం లో జిల్లా టాపర్ గా నిలిచింది. ఈ కార్యక్రమంలో సాంఘిక శాస్త్ర ఫోరం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఈ. మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏ. జంగయ్య, కోశాధికారి జి. పరమేశ్, ఏఎంవో జయచంద్రా రెడ్డి, ప్రముఖ సంఘ సేవకుడు నక్క శ్రీనివాస్ యాదవ్ , అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# వంద రోజులు పని కల్పించాల్సిందే

## ప్రాధాన్యత పనులకు అవకాశం
## నిర్దేశిత లక్ష్యాలని సాధించాలి
## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 02(నమస్తే ఉదయం):**
ఉపాధి హామీ పథకం కింద గ్రామీణ ప్రాంతాల్లో జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికీ 100 రోజుల పని కల్పించాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పనుల పురోగతి పైన అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, పీడీ హౌసింగ్, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు, ఎంపీడీఓ, ఎంపీవో, ఏపిఓ లతో సోమవారం కలెక్టరెట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో రివ్యూ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పనుల్లో వేగం పెంచాలని, నిర్దేశించిన లక్ష్యా లను చేరుకోవాలని సూచించారు.ఉపాధి పనుల కల్పన లో భాగంగా, ఎక్కువ అవసరం గల పనులను గుర్తించి వాటి పైన దృష్టి సారించాలన్నారు.మండల స్థాయి లో ఎంపీడీఓ లు టిఏ క్లస్టర్లా వారీగా మీటింగ్ పెట్టుకొని. సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డ్ మెంబెర్స్ భాగస్వామ్యం చేయాలన్నారు.రైతుల బీడు పొలాల అభివృద్ధి పనులు, పొలాలకు వెళ్లే బాటలు, చెరువులు, కుంటలలో పూడిక తీత, కందకాలు తవ్వడం వంటి పనులను ఉపాధి హామీ పథకం లో చేర్చి, ప్రతి గ్రామానికి 75 మందికి తగ్గకుండ కూలీల తో పనిచేయించాలన్నారు.ఇందిరమ్మ ఇళ్ల ల్లో టాయిలెట్స్ నిర్మాణాలు కావాలని, కమ్యూనిటీ సోక్ పిట్స్, కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్ నిర్మాణ లక్ష్యాలను సాధించాలన్నారు.మన జిల్లా మన నీరు 2.0 లో భాగం గా తక్కువ ఖర్చు తో ఇంకుడు గుంతల నిర్మాణాలను చేపట్టి.. వాటిని జెఎస్ జెబి పోర్టల్ లో అప్లోడ్ చేయాలన్నారు.పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ కు సంబందించిన పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు.వచ్చే వేసవి కి తాగు నీటి ఎద్దడి రాకుండా వెంటనే తగు చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరత ఇంట్రా, గ్రిడ్ ఈ ఈ లను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశం లో డిఆర్డిఎ పీడీ వసంత, అదనపు డిఆర్డిఏ లు నూరుద్దీన్, చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# తొర్రూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ అభ్యర్థులకు బీ-ఫారాలు అందజేసిన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి , టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి.

**జనగామ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 02(నమస్తే ఉదయం):**
జిల్లా లోనిపాలకుర్తి నియోజకవర్గం పరిధిలోని తొర్రూర్ మున్సిపాలిటీలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ పూర్తయిందని. తొర్రూర్ మున్సిపాలిటీలోని 16 వార్డులకు గాను 16 మంది కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు పార్టీ బీ–ఫారాలను పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి అధికారికంగా సోమవారం అందజేశారు.ఈ కార్యక్రమం సందర్భంగా నాయకులు అభ్యర్థులకు పార్టీ బీ–ఫారాలను అందజేసి, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ఐక్యంగా పని చేయాలని సూచించారు. ప్రజా సమస్యలను గడపగడపకు తీసుకెళ్లి, కాంగ్రెస్ పార్టీ పాలనలో చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని అభ్యర్థులకు దిశానిర్దేశం చేశారు..



అభ్యర్థులకు బి పారాలు అందచేస్తున్న ఎమ్మెల్యే, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్

# గద్వాల మున్సిపాలిటీ పై బిజెపి జండా ఎగురవేస్తాం

## డికే అరుణమ్మ, డికె.స్నిగ్ధ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి..

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 2(నమస్తే ఉదయం)**
మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డికే అరుణమ్మ , డికె.స్నిగ్ధ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ ఎన్నికలలో గద్వాల మున్సిపాలిటీ పై బిజెపి జెండా ఎగురవేస్తా... సోమవారం గద్వాల పట్టణంలోని మున్సిపాలిటీకి పోటీ చేస్తున్న బిజెపి పార్టీ అభ్యర్థులు 34 మంది కి బిఫార ములు అందజేయడానికి పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి మున్సిపల్ ఎన్నికల అధికారులకు భీ ఫామ్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా యువ నాయకురాలు డికె.స్నిగ్ధ రెడ్డి మాట్లాడుతూ ..గద్వాల మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలంటే బిజెపి పార్టీని గెలిపించి పట్టణ ప్రజలు అభివృద్ధికి తోడ్పాటును అందించాలని కోరారు.37 వార్డులలో బీజేపీ అభ్యర్థులు పోటీ చేయడం జరిగిందని ప్రతి వార్డులో బిజెపి అభ్యర్థి కమలం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి పట్టణ అభివృద్ధికి తోడ్పడాలని ఆమె గద్వాల పట్టణ ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పెద్ద అన్ని వార్డుల నాయకులు ,ప్రజలు కార్యకర్తలు హాజరయ్యారు..



# మరింతగా దిగివస్తున్న బంగారం ధరలు

## 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,51,530కి చేరిక
## 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,38,900
## రూ.3 లక్షలకు చేరుకున్న కిలో వెండి ధర

**హైదరాబాద్, ఫిబ్రవరి 2(నమస్తే ఉదయం)**
బంగారం, వెండి ధరలు పెట్టుబడిదారులకు చుక్కలు చూపిస్తున్నాయి. ఇటీవలి కాలంలో భారీగా పెరిగిన వెండి, బంగారం ధరలు గత నాలుగైదు రోజులుగా అంతే స్థాయిలో పతనమవుతున్నాయి. ఆల్ టైమ్ గరిష్టానికి చేరుకున్న బంగారం, వెండి ధరల్లో భారీగా లాభాల స్వీకరణ జరుగుతుండడమే దీనికి కారణంగా కనిపిస్తోంది. కొనుగోలుదారులకు ఆనందాన్ని కలిగించకున్నా కొంతమేర దిగివస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి సోమవారం ఉదయం 9:30 గంటల



సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్లో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.1,51,530కి చేరింది. నిన్నటి ధరతో పోల్చుకుంటే ఏకంగా 9,050 రూపాయలు తగ్గింది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,38,900కి చేరింది. నిన్నటి ధరతో పోల్చుకుంటే 8,300 రూపాయలు తగ్గింది. ఇక, దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి రేటు రూ.1,51,680కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ ధర రూ.1,39,050కి చేరుకుంది.మరోవైపు ఇటీవల భారీగా పెరిగిన వెండి కూడా వేగంగా పతనమవుతోంది. ఐదు రోజుల క్రితం రూ.4.25 లక్షలకు చేరిన కిలో వెండి కొద్ది రోజుల్లోనే తిరిగి రూ.3 లక్షలకు చేరుకుంది. నిన్నటి ధరతో పోల్చుకుంటే కిలోకు రూ.50 వేల మేర తగ్గింది. హైదరాబాద్‌లో కిలో వెండి ధర ప్రస్తుతం రూ.3 లక్షలుగా ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో కూడా కిలో వెండి ధర రూ.3 లక్షలుగా ఉంది.



విద్యార్థులతో కలెక్టర్

# పరీక్షలకు బాగా ప్రిపేర్ అవ్వండి

## జిల్లా కి మంచి పేరు తేవాలి
## భోజనం బాగుండాలి
## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 02(నమస్తే ఉదయం)**
పదవ తరగతి పరీక్షలకు విద్యార్థులు పక్కా కార్యాచరణ పెట్టుకొని బాగా ప్రిపేర్ అవ్వాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.స్టేషన్ ఘనపూర్ లోని బాలుర సాంఘిక సంక్షేమ పాఠశాలను కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సోమవారం సందర్శించారు.ముందుగా పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి పరీక్షలకు వారి ప్రిపేరేషన్ ఎలా జరుగుతుందని, ఇప్పటివరకు జరిగిన పరీక్షలలో ఎలా మార్కులు వచ్చాయాని, ఎ ఎ సబ్జెక్ట్ లను ఎంత వరకు చదవడం పూర్తిచేసారు తదితర వివరాలని అడిగి తెలుసుకున్నారు.ఇప్పటి నుండి అస్సలు సమయాన్ని వృధా చెయ్యద్దని, ప్రతీ సబ్జెక్ట్ పైన పట్టు సాధించి, మంచి మార్కులు తెచ్చుకొని జిల్లా కి మంచి పేరు తీసుకరావాలని విద్యార్థులకు కలెక్టర్ సూచించారు.అనంతరం కిచెన్ గది లోకి వెళ్లి వంట సరుకులను, కూరగాయలని పరిశీలించారు.మెనూ ప్రకారం భోజన తయారీ ఉండాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేసారు.మధ్యాహ్న భోజనం చేస్తున్న విద్యార్థుల దగ్గరికి వెళ్లి ఎలా ఉంది భోజనం అని మెనూ ప్రకారం వండుతున్నారా, లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో ఘనపూర్ ఆర్డివో వెంకన్న, తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్ పాల్గొన్నారు.



# ప్రస్తుతం గద్వాలలో ... ఎన్నికల సర్వే ఎలా ఉందని అడిగితే...

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 2(నమస్తే ఉదయం)**
అందరిని ఊరిస్తున్న... ఎన్నికల ఫలితాలు
సర్వీస్, స్థానికత, ఆత్మీయత అభ్యర్థులకే ఓటర్ల మొగ్గు?
ఈ సారి ఓటర్లు భారీగా మార్పు కోరుకుంటున్నారు.
ఎవరికెంత పట్టు ఉందో ఎన్నికల ఫలితాల్లో తేలనుంది.కాంగ్రెస్ పార్టీ వాడు ఫోన్ చేస్తే... మనదే
బీజేపీ పార్టీ వాడు ఫోన్ చేస్తే... మనదే బీఆర్ఎస్ పార్టీ వాడు ఫోన్ చేస్తే మనదే...జన సేన పార్టీ వాడు ఫోన్ చేస్తే... మనదే...
ఎంఐఎం వాడు ఫోన్ చేస్తే... మనదే అన్నట్లుంది.ఓటర్ నాడి పట్టుకోవడం కష్టం... డబ్బు ప్రభావం కొంత చూపెట్టుచ్చు. కాని అభ్యర్థి ముఖ్యం



# ప్రభుత్వ కళాశాలలో ఈ ఏడాది బడ్జెట్ పై అవగాహన

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 2(నమస్తే ఉదయం)**
గద్వాలలోని ప్రియదర్శిని ప్రభుత్వ మహిళాడిగ్రీ కళాశాలలో సోమవారం ఆర్థిక శాఖ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వము ప్రవేశ పెట్టిన బడ్జెట్ 2026–2027 అవగాహన కార్మక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మీనాక్షి మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వము ప్రవేశపెట్టిన బడ్జెట్ నందు ఏయే రంగాలల్లో రంగాలకు ప్రాధన్యతను ఇచ్చారో అవగాహన కల్పించారు వికసిత్ బారత్ 2047 దృష్టిలో ఉంచుకుని విద్య, వైద్యం, రక్షణ వ్యవసాయము మొదలగు రంగాలకు ఎక్కువ నిదులను కేటాయించారు అని పేర్కొన్నారు. స్వల్పకాలిక లక్ష్యాలను కాకుండా, దీర్ఘ కాలిక లక్ష్యాలను దృష్టిలో ఉంచుకొని మహిళల అభివృదికి బడ్జెట్ ను రూపొందించారు అని పేర్కొన్నారు. మహిళాభివృద్ధికి ప్రత్యేక రుణాలు కేటాయించారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సి.జి. లక్ష్మి ప్రసాద్ . అద్యాపకులు, విద్యార్థినిలు పాల్గొన్నారు

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608